మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల /నారాయణపేట

## ఆకట్టుకుంటున్న లంబోదరుడి రూపం..



వినాయకుడి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మండపాల వద్ద చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ కొలాటాలు, బొడ్డెమ్మలు వేస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని గణేశుడు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు.

ఆకట్టుకుంటున్న వీరశివాజీనగర్‌లో చంద్రయాన్3 ఆకారంలో గణేష్

*మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

## ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు ఎరువులు అమ్మాలి

**గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్దేశించి న ఆదేశాల మేరకే ఎ రువులు, పురుగు మం దులను అమ్మాలని జి ల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎరువుల దుకా ణాల యాజమాన్యాల ను ఆదేశించారు. బుధ వారం జిల్లా కేంద్రంలో ని పాత బస్టాండ్ దగ్గ రలో ఉన్న ప్రైవేట్ ఎ



ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

రువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తూ ఎరువుల దుకాణానికి వచ్చిన ఎరువులు, అమ్మిన ఎరువులు, స్టాక్ విలువలను పరిశీలించారు. యూరియా, డిఏపి, ఎమ్ఓపి, కాంప్లెక్స్ ఎరువులు ఎన్ని బస్తాలు వచ్చాయని రైతులకు వేటి ఆధారంగా ఎరువులు ఇస్తారని, దుకాణదారును వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుకాణానికి వచ్చిన స్టాకు ఎంత ఉంది, ఇంకా ఎంత రావాల్సి ఉంది,ఇప్పటివరకు ఎంతస్టాక్ అమ్మారు వివరాలు తెలుసు కున్నారు.అంతేకాక గోడౌన్‌లో నిల్వఉన్న ఎరువులు ఎంత అని అడగ గా 3వేలమెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉందని, ఇంకా 2వేల ట న్నుల యూరియా రావాల్సి ఉందని తెలిపారు. యూరియా, ఇఫ్కో, పొటాష్ ఎరువులు, ఈపాస్ ప్రకారం ఎరువులు అమ్మాలని, గోడౌన్‌లో ఉన్న ఎరువులు సరిపోయేటట్లు చూడాలని,జిల్లాలోని ఎరు వుల దుకా ణదారులు, ప్రభుత్వ ఆదేశాల మేరకే ఎరువులు అమ్మాలని, ఎవరైనా ఎరువులు బ్లాక్‌లో అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందునా యక్, ఎడిఏ సంగీత, లక్ష్మి, ఎంఈఓ ప్రసాద్, దామోదర్‌రెడ్డి ఉన్నారు.

**సరిహద్దు చెక్ పోస్టులను పకడ్బందీగా**

## ఏర్పాటు చేయాలి : కలెక్టర్ కోయ

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** రాబోయే శా సనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వ ర్లుతో కలిసి బుధవా రం కృష్ణ మండలం స రిహద్దు రాష్ట్రాల అం తర్ జిల్లా చెక్‌పోస్టుల ను ఎక్సైజ్ అధికారు లతో పరిశీలించారు. పోలీస్, ఆర్టీఓ, ఎక్సైజ్



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న కలెక్టర్

అధికారులతో కలిసి చెక్ పోస్టుల బలోపేతానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలన్నారు. తెలంగాణ కర్ణాటక మధ్యలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టుకై స్థలాన్ని పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పో స్టులో పోలీసు, ఎక్సైజ్, వ్యవసాయ మార్కెట్ యార్డు, ఆర్టీఓ అధికా రులు ఉంటారు. కాబట్టి ఓ కంటైనర్‌ను ఏర్పాటు చేసి అక్కడే ఉండేట ట్లు చూడాలన్నారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల ముందు ఆ సమయంలో మద్యం, నగదు సరఫ రా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యలపై పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం మాగనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న కంటైనర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఆర్టీఓ వీరస్వామి, ఎక్సైజ్ అధికారులు కవితరెడ్డి, రాజ్యలక్ష్మి, సియి రాంలాల్, శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సై విజయ్‌భాస్కర్, తహసిల్దార్ తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడుతుంది..

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా శిశు వికలాంగుల సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం కింద మంజూరైన రూ. 2,50,000ల చెక్కులను ఐదుమంది వికలాంగులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగులకు 100 శాతం సబ్సిడితో ఆర్థిక సాయ అందించడం వల్ల వారు జీవనో పాధి పొందుతూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటా రని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ను ఆదుకుంటూ ముందుకు పోతుందని ఎమ్మెల్యే అన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్,సిడిపిఓలు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

## అర్హులందరికి డబుల్‌బెడ్ రూం

# అందజేస్తాం..

**పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**
**కావేరమ్మపేట 120 మంది**
**లబ్ధిదారులకు నెరవేరిన సొంతింటి కల**
**ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** డబుల్ బెడ్ రూం పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రా రంభించిందని అత్యంత పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం జడ్చర్లలో ని చంద్రగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో కావేరమ్మపేటకు చెందిన 120 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలను ఎమ్మె ల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్దిదారుల ఎంపికకు సంబంధిం చి తానే స్వయంగా పర్యటించి వివరాలు సేకరించానని, మున్సి పల్ రెవెన్యూ అధికారుల స్క్రూట్నీ అనంతరం ఎంపిక చేసినట్లు చెప్పారు.విడతలవారిగా ప్రతి ఒక్క అర్హుడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్ల డించారు.గత తొమ్మిది ఏళ్లలో అన్నిరంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీల వల్ల వచ్చి ఉచిత హామీలు ఇచ్చి మోసం చేసే ప్రయత్నం చేస్తారని ప్రజలు



లబ్దిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అప్రమత్తంగా ఉండాలన్నారు. సంక్షేమం అభివృద్ధిలో నేడు తె లంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇన్ని పథకాలు, ఇంత అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కో రారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మీరవిందర్, మార్కెట్ కమిటి ఛైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, నాయకులు పిట్టల మురళి, పాలా ది రామ్మోహన్, కంగలి జంగయ్య, పటోళ్ల నాగిరెడ్డి, ఇమ్ము, శంకర్‌నాయక్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం,అభివృద్ధి..!

- మోడీకి చిత్తశుద్ధి ఉంటే ఈ ఎన్నికల్లోనే మహిళా బిల్లు ప్రవేశ పెట్టాలి
- రూ.3కోట్ల 50లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ మాట తప్పని, మడమ తిప్పని నాయకుడిగా గ్రామాలాభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టార ని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రం నుంచి చారకొండ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో భైరాపూర్ గ్రామ సమీపంలో రూ.3కోట్ల 50లక్షలతో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు, ఎన్‌ఆర్‌జీఎస్ ద్వారా రూ.25లక్షలతో సీసీ రోడ్డు పను లను గ్రామ సర్పంచ్ దార్లకుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే జైపాల యాదవ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృ ద్ధి సాధ్యమని గ్రహించిన ప్రజలు సీఎం కేసీఆర్‌కు అన్ని విధాలు గా మద్దతు నిలుస్తున్నారని, ఉమ్మడి ఏపీ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధనకై కోట్లాడి సాధించుకొని 9 సంవత్సరాల పాలనలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించారన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి, దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, రైతు బంధు, రైతు భీమా పథకాలను ప్రవేశ పెట్టి దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి కేవలం తెలంగాణ



బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్రంలోనే జరిగిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు హైకమాండ్ ఢిల్లీలో ఉంటుందని, బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలే హైకమాండ్ అని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీకి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో మహిళలకు సీట్లు కేటాయించాలని, మరోసారి మహిళా బిల్లుతో మోసం చేసినట్లేనని దుయ్యబట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, జెడ్పీటీసీ ధ్యావ విజితారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, వైస్ ఎంపీపీ శాంతిగో పాల్‌నాయక్ రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, మాజీ ఎంపీపీ జయప్రకాశ్, వెంకటయ్యగౌడ్, ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, ఆర్‌అండ్‌బీ డీఈ నాగలక్ష్మి, ఈఈ భాస్కర్, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ సునిత, తదితరులు ఉన్నారు.

## ఈసీ నిబంధనలకు లోబడి పనిచేయాలి..

**ఎన్నికల నియమావళిపై శిక్షణ.. మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరు తమ విధులు నిర్వహించాల్సి ఉం టుందని మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ సూ చించారు. రాబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తు తీసు కోవాల్సిన జాగ్రత్తలు,పాటించాల్సిన నియమాలు, చేపట్టాల్సిన చర్యలపై జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఎస్పీ కె.నరసింహ శిక్షణ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలీ సులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు.ఎన్నికలకమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వ ర్తించాలని తెలిపారు. జిల్లాలో మూడు నియోజక వర్గాలైన,మహబూబ్‌నగర్,జడ్చర్ల,దేవరకద్ర



శిక్షణకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది





శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

నియోజకవర్గాలకు డీఎస్పీలుగా ఇంఛార్జిలుగా ఉం డి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నా రు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు ఎ న్నికల ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తర్వా త తీసుకోవాల్సిన చర్యల గురించి క్షుణ్ణంగా అవ గాహన కలిగి ఉండాలని, ఎన్నికల సందర్భంగా ఎన్నికల ముందు, ఎన్నికల రోజు,ఎన్నికల తర్వా త తీసుకోవాల్సిన చర్యల గురించి క్షుణ్ణంగా అవ గాహన కలిగి ఉండాలని, ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నా రు. సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పక డ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అ లాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా, సమస్యలు సృష్టించే వారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎన్నికల సమయం లో సమస్యలు సృష్టించే వారిపై పూర్తినిఘా ఏ ర్పాటు చేయాలని చెప్పారు. పోలీస్ అధికారులు ఎన్నికల సమయంలో - మిగతా4లో..

## పంట రుణాలు రెన్యువల్ అయ్యేవిధంగా చర్యలు..

**వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త :** రైతులకు జరిగిన రుణమాఫీకి తగ్గట్టు రైతులకు తిరిగి పంట రుణాలు రెన్యువల్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్ట ర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ప్రిన్సిపాల్ సెక్రటరి ల ద్వారా జిల్లా కలెక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరె న్స్‌లో వనపర్తి నుండి కలెక్టర్ పాల్గొన్నారు. రైతురుణమాఫీ,జిల్లాల వారీగా ఎరువుల నిల్వ లు, సమస్యలు,జి.ఓ నెంబర్ 58,59 రెగ్యులర్ రైజే షన్,గృహలక్ష్మి,చనిపోయిన ఆసరా పెన్షన్ దారు ల నామినికి కొత్తగా ఆసరా పెన్షన్ మంజూరు,సో షల్ వెల్ఫేర్ ద్వారా ఇళ్ళ స్థలాల పంపిణీ,తెలంగా ణకు హరితహారం పై సమీక్ష నిర్వహించారు.వీడి యోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 34985 రైతులకు రూ.194. 15 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రుణమాఫీ జరిగిన రైతులకు తిరిగి పంట రుణా లు పొందేవిధంగా ఇప్పటికే బ్యాంకర్లకు,వ్యవసా య అధికారులకు ఆదేశాలు జారీ చేసి క్రమం త ప్పకుండా పర్యవేక్షిణ చేస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంది కుమారి వివరిస్తూ రుణమాఫీ జరిగిన మొత్తం రైతులకు పంట రు ణాలుగ రెన్యువల్ పొందాలనేది ప్రభుత్వ లక్ష్యం అన్నారు.రాష్ట్రంలో ఎరువులకు కొరత లేదని,ప్రతి ఎరువుల డీలర్ షాప్ ముందు రోజువారీగా ఎరు వుల నిలువలు సూచిక బోర్డు పై రాసేవిధంగా ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.కృత్రిమ కొరత చుపించండానికి ప్రయత్నం చేస్తే చర్యలు తీసుకో వాలని తెలిపారు.జి. ఒ58 పై దరఖాస్తులు పరిశీ లించి అర్హత ఉన్నవారికి పట్టాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆసరా



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.తేజస్ నంద్ లాల్ పవర్

పెన్షన్ పొందుతూ మరణించిన లబ్దిదారుల స్థానంలో వారి నమినీలకు ఆసరా పెన్షన్ మంజూరు చేసే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలియజేశారు. ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన లబ్దిదారు ల స్థానంలో వారి సమిలీలకు ఆసరా పెన్షన్ మంజూరు చేసే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు.సోషల్ వెల్ఫేర్ ఇళ్ళ పట్టాలు ఇచ్చే కార్యక్రమం వారం రోజుల్లో పూర్తి చేయాలన్నా రు. నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మా ణం పనులు వేగవంతం చేయాలని ఆదేశించా రు. హరితహారం,హరిత వనాలు లక్ష్యం మేరకు పూర్తి చేయాలనీ సూచించారు.అయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని,ఇప్పటికే జిల్లాలకు ఇచ్చిన లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ పంట సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అక్టో బర్ చివరి వరకు ఇచ్చిన లక్ష్యం పూర్తి కావాలని తెలియజేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదన పు కలెక్టర్ ఎస్.తిరుపతి రావు,జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్,జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి,డి.ఆర్.ఒ నర్సింహులు,డి.పి.ఓ సురేష్,ఆర్డీవో పద్మావతి,లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆమోల్‌పవార్,ఈ.ఈ పంచాయతీరాజ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రుణమాఫీకి తగినట్లు పంట రెన్యూవల్ పొందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం...

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా రైతులకు జరిగిన రుణమాఫీకి తగ్గట్టు రైతులకు తిరిగి పంట రుణాలు రెన్యూవల్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,ప్రిన్సిపాల్ సెక్రటరి ల ద్వారా జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ నుంచి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు. రైతు రుణమాఫీ జిల్లా వారిగా ఎరువుల నిల్వలు, సమస్యలు, జీఓ నెంబరు 58,59 రెగ్యులరైజేషన్, గృహలక్ష్మి, చనిపోయిన ఆసరా పెన్షన్ దారుల నామినికి కొత్తగా ఆసరా పెన్షన్ మంజూరు, సోషల్ వెల్ఫేర్ ద్వారా ఇళ్ల స్థలాల పంపిణీ, తెలంగాణకు హరితహారంపై సమీక్షా నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో 89056 మంది రైతులకు రూ.492.24 కోట్ల రుణమాఫీ చేయడమైందని, రుణమాఫీ జరిగిన రైతులకు తిరిగి పంట రుణాలు పొందే విధంగా ఇప్పటికే బ్యాంకర్లకు, వ్యవసాయాధికారులకు ఆదేశాలు



వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, ఇతర జిల్లా అధికారులు

జారీ చేసి క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరిస్తూ రుణమాఫీ జరిగిన మొత్తం రైతుకు పంట రుణాలు రెన్యూవల్ పొందాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఎరువులకు కొరత లేదని, ప్రతి ఎరువుల డీలర్ షాప్ ముందు రోజు వారిగా ఎరువుల నిలువలు, సూచిక బోర్డుపై రాసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. కృత్రిమ కొరత చూపించడానికి ప్రయత్నం చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, పీడీ డీఆర్డీఏ నర్సింగ్‌రావు, పీఆర్ ఈఈ దామోదర్‌రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్‌రావు, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రామ్‌లాల్, గృహలక్ష్మి నోడల్ అధికారి శ్రీధర్‌రావు, వ్యవసాయాధికారి కనుకరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్ పాండే తదితరులు ఉన్నారు.

## 10వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె..!!

**- జీతాలు పెంచాలని డిమాండ్.. - రోజుకో రీతిన నిరసన ప్రదర్శనలు..**



కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెల్పుతున్న అంగన్వాడీలు



గణేష్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు

**భూత్పూర్,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:** తమను ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించి,కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు,ఉద్యోగులు చేస్తున్న నిరవధజక సమ్మె బుధవారానికి పదో రోజుకు చేరుకుంది.తమకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రతి టీచర్,హెల్పర్‌కు నెలకు రు.26వేల వేత నం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలైన సీఐటీయు, ఏఐటీయుల నేతృత్వంలో అంగన్వాడీలు ఈ నెల 11నుంచి ఎంపీ డీఓ కార్యాలయాల ఎదుట నిరవదిక సమ్మె చేపట్టారు.రాష్ట్రంలోని దాదాపుగా 70వేల మంది అంగన్‌వాడీలలో టీచర్లు,హెల్పర్లుగా పనిచేస్తున్నారు.యూనియన్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు,మండల కేంద్రాలలో యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. అంగన్వాడీలు రోజుకో రీతిన వినూత్న నిరసనలు తెల్పుతూ తమ అసహనాన్ని తెల్పుతున్నారు.కళ్లకు గంతలు కట్టుకుని,ఎమ్మెల్యే ఇంటిని ముట్టడి,బొడ్డెమ్మలు,నిరసన ర్యాలీలు,ప్రదర్శనలు, పోస్ట ర్లతో నిరసన ప్రదర్శనలు న ప్రదర్శన,గణేష్,అంబేద్కర్ విగ్రహా లకు వినతిపత్రాల సమర్పణ,కలెక్టరేట్ ముట్టడి వంటి వినూత్న కా ర్యక్రమాలు నిర్వహిస్తూ తమ నిరసనలు తెల్పుతున్నారు.అంగన్‌వా డీలు చేస్తున్న సమ్మెకు పలు పార్టీల నేతలు తమ సంపూర్ణ మద్ద తు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి మధుసూధన్‌రెడ్డి(జీఎం ఆర్),బీజేపీ నుంచి రాష్ట్ర నాయకులు సుదర్శన్‌రెడ్డి,రవీంద ర్‌రెడ్డి, ఎగ్గనితో ఆమ్ ఆద్మీ పార్టీ నేత గడ్డం ఎల్లప్ప అంగన్‌వాడీల నిరవది క సమ్మెకు తమ మద్దతు తెలిపారు.

### కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి..

**జడ్చర్ల తాసిల్దార్‌కు సమ్మె నోటీసు అందజేత**

**మహబూబ్‌నగర్‌బ్యూరో, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమ్మె చేపట్టినా ప్ర భు త్వంలో చలనం లేదని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించా లని లేని యెడల ఈనెల 25నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి తెలుగు సత్తయ్య తెలిపారు. ఈమేర కు జడ్చర్ల తాసిల్దార్ కార్యాలయంలో అంగన్‌వాడీలు సమ్మె నోటీ సును తాసిల్దార్ శ్రీనివాస్‌కు అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు ఇవ్వాలని, వలం టరీ రిటైర్‌మెంట్ తీసుకునే అవకాశం కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీదేవి, నసీం, జయలక్ష్మి, షబానా, వసంత, శివలీల, కృష్ణవేణి, సుధారా ణి, నర్సమ్మ పాల్గొన్నారు.



తాసిల్దార్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న అవగన్‌వాడీలు



అంగన్‌వాడి కార్యకర్తల ధర్నాకు మద్దతు తెలుపుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్

### అంగన్‌వాడి టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి..

**కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత**

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా సిఐటి యు ఆధ్వర్యంలో అంగన్‌వాడి ఉద్యోగుల నిరవధిక ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని గ్రాట్యుటీ, రిటైర్డ్ బెనిఫిట్స్, పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఇతర న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని పోరాడుతున్న మహిళల పట్ల కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి వెంటనే అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని సరిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అల్వాల రాజశేఖర్‌రెడ్డి, ఇమ్మానుయేల్, పెద్దపల్లిశివ, రఫీ, మధు, సిఐటియు నాయకులు వెంకటస్వామి, పివి నరసింహ, ఎమ్మెలమ్మ, అరుణ జ్యోతి, సీతక్క, సలోని, ఫరీద, సుమిత్ర, ఆదిలక్ష్మి ఉన్నారు.

## రోడ్డు వెడల్పు బాధితులను ప్రభుత్వం అదుకోవాలి




మున్సిపల్ కమిషనర్‌కు, తహశీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు, సెప్టెంబర్20, ప్రభాతవార్త :** పెబ్బేరు రోడ్డు విస్తరణలో భాగంగా సుభాష్ చౌరస్తా నుంచి జూరాల ప్రధాన కాలువ వరకు కోల్పోతున్న బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో, స్థానిక ఉస్పె, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా ఇళ్లను కోల్పోతున్న ఇంటి యజమానులకు ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం చెల్లిస్తామని ఎలాంటి హామీ ఇవ్వకుండానే ఇళ్లను పడగొట్టడం సరికాదన్నారు. ఇప్పటి వరకు మున్సిపల్ కమీషనర్ కానీ పాలకవర్గం గాని ఎలాంటి భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. రోడ్డు వెడల్పుకు మేము వ్యతిరేకం కాదని నష్ట పోయిన వారికి స్పష్ట మైన ఇవ్వాలన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు, షాపులు కోల్పోతున్న వారిలో పేదవారే ఎక్కువగా ఉన్నారని ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కారుపాకల వెంకట రాములు, గంధం రాజు, బుర్రమోని రాములు యాదవ్, దయాకర్ రెడ్డి, షకీల్, సునీల్, రాములు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబివి పాఠశాలలో పారిశుద్ధ్యంపై అవగాహన సదస్సు



విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** పీపనగండ్ల మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో బుధవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కథలప్ప మాట్లాడుతూ... విద్యార్థులకు పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించుట కోసం ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రులకు ఇంటి పరిసరాలను ఏవిధంగా శుభ్రంగా ఉంచుకోవాలో తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉపన్యాస పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ అధికారి అరుణ, గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణ కమిటీ ఎన్నిక



దేవాలయ పునర్నిర్మాణ కమిటిని ఎన్నుకున్న దృశ్యం

**మూసాపేట, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సంకల్పసిద్ధి హరిహర అయ్యప్ప క్షేత్రంలో రామస్వామి గుట్టపై వెలసిన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణ నూతన కమిటిని బుధవారం ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షులుగా అస్కానీ నరెందర్‌సాగర్, ప్రధాన కార్యదర్శిగా జంగం మధు, కోశాధికారిగా ముక్తా నగేష్, ఉపాధ్యక్షులుగా శేఖర్ మేరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, జగన్మోహన్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్, జాజాల సురేష్, వి. కృష్ణయ్య, నాగరాజు, గోవర్ధన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలోభాస్కర్‌గౌడ్, శెట్టి చంద్రశేఖర్, గుపని కొండయ్య, నారాయణ, రాజేష్‌శెట్టిప్రభాకర్, శ్రీనివాసులు, మహేందర్, సతీష్ పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



వరి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి భరత్ భూషణ్

**మూసాపేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జానంపేట గ్రామ శివారులో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి భరత్ భూషణ్ వరి పంటలను పరిశీలించారు. రైతు శ్రీనివాస్‌రెడ్డి వరి పంటలు పరిశీలిస్తూ పురుగులను పరిశీలించి వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రైతులకు ఇచ్చినటువంటి చిరు సూచనల మేరకు రైతుల పంటలను పరిశీలించి వరి పంట తెగుళ్లు గుర్తించారు. వరి కాండం తొలుచు పురుగులు ఉధృతిని గుర్తించి తెగుళ్ల నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400ల గ్రాములు ఎకరాకు, క్లోరంత్రానిలిప్రోలే 60 ఎంఎల్ ఎకరాలకు పిచికారి చేసి ఆ పంటను రక్షించుకోవాలని అన్నారు. ఈ పురుగు ఉధృతి తగ్గించుకొని పంట అధిక దిగుబడి అదే విధంగా సాగు చేసుకోవాలని సలహా ఇస్తూ రైతులకు తెలిపారు. కార్యక్రమంలో జానంపేట క్లస్టర్ ఏఈఓ శివలీల, రైతు నాగన్న, చక్రాపూర్ రైతులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

### - ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో జడ్చర్లలో ధర్నా

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ జడ్చర్ల మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ నాయకుడు జంగయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే బీజేపీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామన్నారు. ఏండ్లుగా ప్రభుత్వం నాన్చుతుందని, తొమ్మిదేండ్లుగా కాలయాపన చేస్తుందన్నారు. బిల్లు ప్రవేశపెట్టే వరకు ఆందోళన కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులకు నచ్చజెప్పారు.



### మన ఊరు మనబడి కార్యక్రమంతో..

# పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు



నూతన భవనంగా ఏర్పాటు చేసిన పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాల

**ఉప్పునుంతల, సెప్టెంబరు20ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న మన ఊరు మనబడి కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాల్లో మౌలిక వసతులు మెరుగుపడ్డాయి. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఉప్పునుంతల మండలంలో 13 పాఠశాలలను ఎంపిక చేశారు. స్థానిక సర్పంచ్‌ల సహకారంతో పాఠశాలలో మౌలిక వసతుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తి చేయగా కొన్ని పాంశాలలో ప్రగతిలో ఉండగా, కొన్ని పాఠశాలలు ఇంకా పనులు ప్రారంభించలేదు. మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద మంజూరైన నిధులతో స్థానిక సర్పంచ్ కొత్త శిరీష రవింద్రరావు పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరిచారు. పాఠశాల చట్టు ప్రహరీగోడ, విద్యార్థులకు మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు కోసం నీటి వసతి ఏర్పాట్లు, నల్లాల ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా పాఠశాలకు రంగులు వేయక పాత ఇండ్ల మాదిరిగా ఉండేదని ప్రస్తుతం ఈ నిధులతో పాఠశాల మరమ్మతు పనులు, విద్యుత్ సౌకర్యం, విద్యార్థులకు బెంచీల ఏర్పాటు చేయడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు పాఠశాలలోనే లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ పాఠశాల హెచ్ఎం కంప శంకర్, చంద్రశేఖర్‌చారి తెలిపారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ సర్పంచ్ కొత్త రవింద్రరావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవింద్రరావు ఎంతో కృషి చేస్తున్నారని ఆ పాఠశాల హెచ్ఎం పేర్కొన్నారు. గ్రామ శివారులో పాఠశాల ఉండడంతో విద్యార్థులకు ఎన్నో మౌలిక వసతులు కల్పించడంలో గ్రామ సర్పంచ్ సఫలీకృతులయ్యారని చెప్పవచ్చు. గతంలో పాఠశాలలో వసతులు లేక పక్క నియోజకవర్గమైన నాగర్‌కర్నూల్ తాలూకా తెల్కపల్లి మండల కేంద్రంలోని పాఠశాలలకు తమ పిల్లలను పంపేవారమని, ప్రస్తుతం తమ గ్రామంలోని పాఠశాల అన్ని హంగులతో కొనసాగుతుండడంతో తాము మా ఊరి పాఠశాలలోనే మా పిల్లలను చదివించుకుంటున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఏదేమైనా మన ఊరు మనబడి కార్యక్రమానికి మంజూరైన నిధులను పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేసిన గ్రామ సర్పంచ్‌కు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నారు.



మౌలిక వసతుల మధ్య విద్యాబోధన



విద్యార్థులకు తాగునీటి కోసం నల్లాల ఏర్పాటు



విద్యార్థులకు సౌకర్యార్థంగా మరుగుదొడ్ల ఏర్పాటు

# రుణాలు అందించినప్పుడే సంపద సులువ

### ■ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్‌నాథ్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** బ్యాంకులు సాధారణ వ్యక్తులకు అందుబాటులో ఉండి ఉదారంగా రుణాలు అందించినప్పుడే సంపద సృష్టించడం సులువవుతుందనీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం సమీకృత కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ అధ్యక్షతన జరిగిన త్రైమాసిక బ్యాంకర్ల జిల్లా స్థాయి సంప్రదింపులు, సమీక్షా సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ హాజరయ్యారు. బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న జడ్పి చైర్మన్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో సారవంతమైన భూములు సాగు తాగునీరు తోపాటు కష్టపడి పనిచేసే వాళ్లు పుష్కలంగా ఉన్నారని వారికి బ్యాంకర్ల నుండి సరైన అవగాహన ప్రోత్సాహం లేకపోవడం వల్ల 100 శాతం లక్ష్యాలను సాధించలేకపోతున్నామని అన్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు మంచి ఫలితాలే సాధిస్తున్నప్పటికీ 100 శాతం లక్ష్యాలు సాధించేందుకు బ్యాంకర్లు అధికారులు సమన్వయంతో అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో నిర్మాణ రంగంలో పనిచేసే విధంగా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో నిర్మాణ రంగంలో పనిచేసే వివిధ రంగాల కార్మికులు ఉన్నప్పటికీ వారికి సరైన గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల బ్యాంకుల దగ్గర వాటిని చూపించి రుణాలు పొందలేని పరిస్థితిలో ఉన్నారని అందువల్ల అలాంటి వారికి గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా ఏదైనా అవకాశం ఉంటే చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జిల్లాలో 34,985 మంది రైతులకు 1094.15 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని ఇప్పుడు రైతులందరికీ కొత్తగా రుణాలు పొందేందుకు అర్హత సాధించినందున బ్యాంకర్లులోన్ మేళాలుపెట్టి రైతులను వేదికగా చేసుకోవాలని బ్యాంకర్లను, జిల్లా వ్యవసాయ అధికారినీ సూచించారు. అదేవిధంగా కొంతమంది రైతులు పంటనునాకు తీసుకొని వారి ఖాతాలు మాత్రం ట్యాలి కానీ వారు కొంత మంది ఉన్నారని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఖాతాల వివరాలు ఇస్తే వెంటనే రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందన్నారు. అనంతరం జూన్ 30 వరకు బ్యాంకర్ల ద్వారా సాధించిన లక్ష్యాలపై సమీక్షిస్తూ రైతులకు కొత్త ప్రాబ్లంలు 20307 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలము 188.01 కోట్ల రుణాలు మాత్రమే ఇవ్వడం పై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఎస్.ఎల్.బి.సి, ఆర్బీఐకి ఫిర్యాదు చేయనున్నట్లు హెచ్చరించారు. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తగా క్రాప్ లోన్‌లు ఇవ్వడంలో విఫలమయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే రెండు నెలల్లో లక్ష్యానికి అనుగుణంగా కనీసము 50 శాతం రుణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు బ్యాంకర్లందరూ 50 శాతం రుణాలు ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లాలో పంట ఉత్పత్తితో పాటుగ పంట ప్రాసెసింగ్ కొరకు అవసరమైన మేరకు రైతులకు రుణాలు ఉదారంగా అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఏం.ఎస్.ఎం. ఈ రుణ లక్ష్యాల పై సమీక్షిస్తూ జిల్లాలో 119.07 కోట్లకు గాను 45.42 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చి 38 శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. దీనిని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పి.యం.ఈ.జి.పి, పి.యం.ఎఫ్.యం ఈ రుణాల కు సంబంధించి 96 దరఖాస్తులకు గాను ఇంకా 36 సూచించారు. ప్రయారిటీ సెక్టార్ నాన్ ప్రయారిటీ సెక్టార్‌లో రెండింటినీ సమానంగా చూస్తూ ఇచ్చిన లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను సూచించారు. వీధి వ్యాపారులు పీఎంఈజీపీ కింద తీసుకున్న రుణాలు సక్రమంగా తిరిగి చెల్లిస్తున్నందున వారికి అవసరమైన మేరకు తిరిగి రుణాలు ఇవ్వాలని తెలియజేశారు. జిల్లాలో పాల ఉత్పత్తి పెంచల్సిన అవసరము చాలా ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని స్వయం సహాయక సంఘాలతో సమన్వయం చేసుకొని పాడి ఎశువులకు రుణాలు ఉదారంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ రుణాలు సైతం లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు వచ్చే త్రైమాసిగా సమావేశానికి అన్ని బ్యాంకులు మంచి ఫలితాలు సాధించినట్లు కనిపించాలని తెలియజేశారు. అనంతరం వనపర్తి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్బిఐ ఎండిఓ తేజ దీప్తి బెహరా, నాబర్డ్ ఎ.జి.యం.పి. అఖిల్, లీడ్ బ్యాంకు మేనేజర్ అమోల్ పవార్, డిఆర్‌డిఓ నరసింహులు, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, వివిధ శాఖల అధికారులు, బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.




బ్యాంకర్ సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్.లోక్‌నాథ్‌రెడ్డి

# పేద ప్రజలకు ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి

### ● అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహం

**ఇటిక్యాల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలిచి ఆదుకుంటుందని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా, కొండేరు గ్రామంలోని లబ్దిదారులకు సీఎం సహాయనిధి కింద మంజూరైన 3 లక్షల 75 వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారుల ఇంటికి వెళ్లి అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం స్వయంగా అందజేశారు. ఎర్రవల్లి చౌరస్తాలో తిరుపతి 1 లక్ష 50 వేలు, సాయిబాబాకు 41 వేలు, అలాగే కొండేరు గ్రామంలో పద్మమ్మ 17 వేలు, పరశురాముడు 28 వేలు, ఎరుకలి కృష్ణ 19 వేలు, దేవరాజు 60 వేలు, స్వప్న 60 వేల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ పేదలకు అండగా ఉండి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ సీఎం సహాయనిధి ఆదుకుంటుందని వైద్య చికిత్స చేసుకోలేక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని అత్యవసర సమయంలో ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వీరన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు జయచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మధునాయుడు, రాముడు, సుంకన్న, మండలపార్టీ అధ్యక్షుడుమహేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి నీలి పద్మ శ్రీనివాసులు, నాయకులు, రాగన్న, కృష్ణసాగర్, శివుడు, లోకారెడ్డి, ప్రభుదాస్, కృష్ణ, బజారన్న, తిరుమల్‌రెడ్డి, దానం తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం

## ఆశా కార్యకర్తల సమ్మె నోటీస్ అందజేత



**ఇటిక్యాల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** వైద్యఆరోగ్య శాఖలో ఏళ్లతరబడి పని చేస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న పారితోషికాన్ని 18 వేల ఫిక్స్‌డ్ జీతం చెల్లించాలని ఇతర పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లుకు ఈనెల 25 నుండి చేపట్టే నిరవధిక సమ్మె నోటీసును ఆశ కార్యకర్తలు ఇచ్చారు. సమ్మె నోటీసులో ఆశా కార్యకర్తలకు ప్రమాదభీమా 5 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు, ప్రమోషన్లు, ప్రసూతి సెలవులు, ఆశాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అదేవిధంగా జిఎన్ఎం, ఏఎన్ఎం చేసిన ఆశా కార్యకర్తలకు వెయిటేజీ ఇవ్వాలని, ప్రభుత్వం విధులలో పనిభారం తగ్గించాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ వెంకటేశ్వర్లుకు ఇచ్చారు. అదేవిధంగా సమ్మెకు సంబంధించిన నోటీసును స్థానిక ప్రభుత్వాసుపత్రి డా.రమేష్, ఎస్సై అశోక్‌బాబుకు సమ్మె నోటీసును స్థానిక ప్రభుత్వాసుపత్రి డాక్టర్ రమేష్, ఎస్సై అశోక్‌బాబుకు సమ్మె నోటీసును అందజేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సరస్వతి, రాజేశ్వరి, సుగుణ, సుజాత, సుమలత, నరసమ్మ, గోపాలమ్మ, కళావతి, సుగుణ, హేమలత, జ్యోతి, భారతి, శారద, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**ఉప్పునుంతల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** భూస్వాములను ఎదిరించి గడగడలాడించిన, దొరలను ఎదిరించిన మహనీయురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు భూమిపూజ బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎదిరించి పోరాడిన నారీమణి చాకలి ఐలమ్మ అని ఆమె విగ్రహావిష్కరణకు రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేశారు. కార్యక్రమంలోరజకసంఘం నాయకులుకృష్ణయ్య, తిరుపతయ్య, జంగయ్య, చిన్న నాగయ్య, జంగయ్య, శివ, యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్‌గౌడ్, సీమర్ల మల్లారెడ్డి పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో ఐలమ్మ విగ్రహానికి భూమిపూజ చేసిన దృశ్యం

## బిజెపి కార్యకర్తకు పరామర్శ



బాలస్వామి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న శ్రీకాంత్ భీమా

**ఉప్పునుంతల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త పాతుకుల బాలస్వామి గతకొన్ని రోజుల నుంచి అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్యులతో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. బాలస్వామి ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకుని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ వచ్చారు. ఇటీవల ఆసుపత్రి నుంచి ఇంటికి రావడంతో బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి శ్రీకాంత్ భీమా వచ్చారు. బాలస్వామి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. బాధితునికి ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ల మహేష్ యాదవ్, శ్రీను, కిట్టు, సహదేవు తదితరులు పాల్గొన్నారు.

## వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతున్న బోర్ డీలర్స్

**ఉప్పునుంతల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** ఈసారి వర్షాలు సకాలంలో పడక పోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. దీంతో ఉన్న బోరు బావులతో సాగు చేసుకున్న పంటలకు నీరందిస్తుండగా, అచ్చంపేటకు చెందిన బోర్ డీలర్స్ గ్రామాలలో విచ్చలవిడిగా డ్రిల్లింగ్ చేయడంతో పక్క పొలాలు ఉన్నవారు తమ పంట పొలాల్లో ఉన్న బోరు బావులు ఎండిపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. కానీ మండలంలో విచ్చలవిడిగా వాల్టా చట్టాన్ని తుంగలోకి తొక్కి బోర్ డీలర్స్ విచ్చలవిడిగా డ్రిల్ చేస్తున్నారు. రైతు బోర్ వేయాలన్నా స్థానిక రెవెన్యూ అధికారుల అనుమతి మేరకు వేయాల్సి ఉండగా బోర్ డీలర్స్ అధికార బలంతో భారీ ఎత్తున మండలంలో విచ్చలవిడిగా బోర్లు డ్రిల్ చేయడంతో గతంలో ఉన్న బోరు బావులు ఎండిపోయే ప్రమాదం ఉందని మండల రైతులు వాపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని వాల్టా చట్టాన్ని అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## గజిటెడ్ హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం



ఉప్పునుంతల హైస్కూల్లో గెజిటెడ్ హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

**ఉప్పునుంతల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన బదిలీలలో ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా జిల్లా గెజిటెడ్ హెచ్ఎంల సంఘం అధ్యక్షులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి బాధితులు చేపట్టారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించి సాదరంగా స్వాగతం పలికారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్‌లోని హిందీ ఉపాధ్యాయులు శాలువాలు, పూలమాలతో శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం రెండు, మూడు రోజుల్లో పదోన్నతి పొందే స్థానిక స్కూల్ అసిస్టెంట్లు హనుమంత్‌రెడ్డి, లక్ష్మారావులను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసన్మాన కార్యక్రమంలో భాషోపాధ్యాయ జిల్లా నాయకులు మహ్మద్ బురాన్, రూప్లానాయక్, బల మూరు బసవయ్య, శ్రీనివాసులు, ఆపాఠశాల ఉపాధ్యాయులు శ్యాంసుందర్ గౌడ్, సత్యనారాయణ, పోకల సతీష్, కమలేకర్ నాగేశ్వర్‌రావు, శ్రీనివాస మూర్తి, చంద్రశేఖర్, అనసూయ, అనురాధ, కల్పన పాల్గొన్నారు.

## దేవరకద్రలో సబ్‌ట్రెజరీ ఏర్పాటుకు భవన పరిశీలన

**దేవరకద్ర, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** దేవరకద్రలో సబ్‌ట్రెజరీ కార్యాలయం ఏర్పాటుకు బుధవారం భవనాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషితో దేవరకద్రలో త్వరలో సబ్‌ట్రెజరీ కార్యాలయం ఏర్పాటు కానుంది. దీనికి గాను ఎమ్మెల్యే ఆల ఆదేశానుసారం దేవరకద్రలో సబ్‌ట్రెజరీ కార్యాలయం ఏర్పాటుకు అధికారులు, ప్రజాప్రతినిధులు భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యాలయం పరిదిలోకి దేవరకద్ర, చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలాలు వస్తాయి. ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యార్థం ఎమ్మెల్యే ఆల ప్రత్యేక చొరవతో దేవరకద్రలో సబ్‌ట్రెజరీ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నారని యంపిపి కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ తెలిపారు. 15 రోజులలో దేవరకద్రలో సబ్‌ట్రెజరి కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని డీటీఓ బి.శ్రీనివాస్ తెలిపారు. దేవరకద్రలో సబ్‌ట్రెజరీ కార్యాలయం ఏర్పాటుకు చేసిన భవన పరిశీలన కార్యక్రమంలో డీటీఓ బి.శ్రీనివాస్, ఏటిఓ తానాజి, బీఆర్ఎస్ మండల పార్టీమాజీ అధ్యక్షుడు కుర్వ శ్రీకాంత్‌యాదవ్, అకౌంటెంట్లు కృష్ణకుమార్, శ్రీనివాసులు, సూపరిటెండెంట్ శ్రీనివాస్‌పాల్గొన్నారు. దేవరకద్రలో సబ్‌ట్రెజరీ కార్యాలయం ఏర్పాటు చేస్తుండటంలోఉద్యోగులు, ఆయా మండలాల ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. ఎమ్మెల్యే ఆలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఎద్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్20 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని వాసవీ నగర్‌లో శంకరాచారి అకస్మికంగా మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డిలు పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ఎద్మ మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ ఎద్మ సత్యం మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించి మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతయ్యయాదవ్, నాయకులు మురళి, వెంకటాచారి, భీమయ్య, వాసవీనగర్ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## మా హక్కులను సాధించి తీరుతాం..

### మండల ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు కురుమయ్య

**పీపనగండ్ల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** పీపనగండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మూడవ రోజు రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు కురుమయ్య మాట్లాడుతూ..మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏబిసిడి రిజర్వేషన్ వర్గీకరణకు ఏర్పడిన సంఘం అని, ఈ పార్లమెంటు సమావేశాల్లో మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని వర్గీకరణ సాధించేంత వరకు మా పోరాటం ఆగదని చెప్పడం జరిగింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గద్దమీది రాజు, దయ్యాపు కృష్ణ పాల్గొన్నారు.



## ఓబిసి మండల అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత

**మహబూబ్‌నగర్‌బ్యూరో, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గాలకు సంబంధించిన అన్ని మండలాలకు నూతనంగా నియమించిన ఓబిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మహబూబ్‌నగర్ జిల్లా ఓబిసి అధ్యక్షులు బాలచందర్‌గౌడ్ హాజరై పత్రాలు అందజేశారు. దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల కొత్తశ్రీను, మూసపేటకు కావలినగేష్, భూత్పూర్‌కు జైదు శ్రీను, దేవరకద్రకు గోపాల్, కౌకుంట్లకు ఆంజనేయులు, చిన్నచింతకుంటకు కమలాకర్‌ను నియమించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి మహబూబ్‌నగర్ టౌన్‌కు బండి మల్లేష్, మహబూబ్‌నగర్‌కు రాజుగౌడ్, హన్వాడకు పాశం సత్యంను నియమించారు. జడ్చర్ల నియోజకవర్గానికి సంబంధించి జడ్చర్లకు గోల్కొండ గోపాల్, బాలానగర్‌కు పొట్లపల్లి యాదయ్య, రాజాపూర్‌కు శేఖర్‌గౌడ్, నవాబ్‌పేటకు మల్లేష్, మిడ్జిల్‌కు కొంగలి నర్సింహులు, జడ్చర్ల టౌన్‌కు సంబంధించి కృష్ణయ్యకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాహుల్‌గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఓబిసి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, టిపిసిసి ఓబిసి ఉపాధ్యక్షులుటిసి శ్రీనివాస్, మహబూబ్‌నగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతరాఘవేంద్రరాజు, మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బెక్కరి అనిత మధుసూదన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా మీడియా ఇంఛార్జి బెనహర్, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షఫి అహ్మద్, దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్రగౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఫసియొద్దీన్, నాయకులు గోవర్ధన్‌గౌడ్, ఖాజామైనొద్దిన్, గోవులబాలరాజు, ధనుంజయ, నిరంజన్, హనుమంతు, రామకృష్ణ, మహేష్, ఫయాజ్, కావలి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## బీచుపల్లి కృష్ణానదిలో గణనాథుల నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

**ఇటిక్యాల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** వినాయక చవితి పండగను పురస్కరించుకుని సోమవారం మండల పరిధిలోని అలాగే చుట్టుపక్కల గ్రామాలు, జిల్లాలో మండపాలలో గణనాథులు పూజకు కొలువుదీరారు. భక్తిశ్రద్ధలతో భక్తులు గణనాథులకు పూజలు నిర్వహించారు. బీచుపల్లి కృష్ణానది గంగమ్మ ఒడిలో గణనాథులను నిమజ్జనం చేస్తుండగా అన్ని శాఖల ఆధ్వర్యంలో భారీ గణనాథులను క్రేన్ల సహాయంతో నిమజ్జనం చేస్తుండగా రాత్రి సమయంలో విద్యుత్ సౌకర్యం అలాగే గజ ఈతగాళ్లు, హెల్త్ క్యాంపులు విధులు నిర్వహించేందుకు అధికారులను ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. నిమజ్జనానికి ఇటిక్యాల మండలం అదేవిధంగా జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాలలోని గణాథులను మొదటిరోజు బుధవారం సాయంత్రం పొద్దుపోయాక యువత, కుటుంబ సభ్యులు చిన్నచిన్న గణనాథ విగ్రహాలను వెంటతీసుకొచ్చి చిన్నచిన్న గణనాథ విగ్రహాలను వెంట తీసుకొచ్చి నిమజ్జనం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అదేవిధంగా వనపర్తి, పెబ్బేరు, జడ్చర్ల, కొత్తకోట, కొల్లాపూర్ తదితర ప్రాంతాల నుండి గణనాథులను నిమజ్జనానికి 3,5,7,9,11రోజులపాటు పూజలు అందుకున్న గణనాథులను కృష్ణానదిలో నిమజ్జనం చేయనున్నారు. అందుకు కావలసిన ఏర్పాట్లను రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మత్స్యశాఖ, వైద్యారోగ్య శాఖ విద్యుత్‌శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంతో నిమజ్జనం కొనసాగుతుంది. గణనాథుల నిమజ్జనం మూడవరోజు ప్రారంభమైంది. తహసిల్దార్ వెంకటేశ్వర్లు, బీచుపల్లి కృష్ణానదిని గణనాథుల నిమజ్జన కార్యక్రమాన్ని పుష్కర ఘాట్లను పరిశీలించారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, హెల్త్ క్యాంపు ఆరోగ్యశాఖ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు విధులు నిర్వహించారు.

## సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలి

**గండీడ్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిపి మాధవి చెప్పారు. బుధవారం గండీడ్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి మాధవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు, సర్పంచ్‌లు మమేకమై గ్రామాల్లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలియజేసి అర్హులకు ప్రభుత్వ పథకాలు అదే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో చేర్చాలని సల్కర్‌పేట సర్పంచ్ జితెందర్‌రెడ్డి తీర్మాణాన్ని ప్రవేశపెట్టగా గాదిర్యాల సర్పంచ్ పెరికిటి వెంకటరామిరెడ్డి బలపర్చారు. దీంతో మిగతా సభ్యులు మద్దతు తెలపడంతో పాటు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపిపి ఈశ్వరయ్యగౌడ్, ఎంపిడిఓ రూపేందర్‌రెడ్డి, తహసిల్దార్ యేసయ్య, ఎంపిపి శంకర్‌నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపేవరకు దీక్ష కొనసాగిస్తాం

**గండీడ్, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపే వరకు దీక్ష కొనసాగిస్తామని వికారాబాద్ జిల్లా సాధన సమితి సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపేందుకు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సంఘీభవం తెలిపారు. ఈసందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో గండీడ్ మండలం ఉండడం వల్ల నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు లేకమండలం రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందలేక వెనుకబడిందనిప్రజా ప్రతినిధులుఅధికారులు స్పందించి గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో విలీనం చేసేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, విద్యార్థి సంఘ నాయకులు, కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న లంబోదరుడి రూపాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** వినాయకుడి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మండపాల వద్ద చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ కొలాటాలు, బొడ్డెమ్మలు వేస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని గణేశుడు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. తొమ్మిదిరోజులపాటు భక్తిశ్రద్ధలతో స్వామివారికి కొలుస్తారు. మండపాలు కూడా ఆకర్షనీయంగా తయారు చేశారు. వివిధ రూపాల్లో ప్రత్యేక ఆకర్శణగా ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. 16వ వార్డులో ఏర్పాటు చేసిన గోల్డెన్ యూత్ 20వ వార్షికోత్సవం సందర్భంగా కాంతారా ఆకారాంలో వినాయకుడిని ప్రతిష్టించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిత్యం కొనసాగుతున్నాయి. సాయినగర్ కాలనీ, శ్రీసత్యనారాయణ కాలనీ, పద్మావతి కాలనీలో మంగళవారం రాత్రి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని 17వ వార్డులో బ్యాడ్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ ప్రారంభించారు.

**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య యువజన సంఘం బచ్చు వెంకటేష్, మహిళా ఆర్యవైశ్యా సంఘం కలకొండ భాగ్యలక్ష్మి నేతృత్వంలో ఏర్పాటు చేసిన గణపతి పూజ కార్యక్రమంలో బుధవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రామును ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు గోనూరు యాది, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడేందుకు మొదటగా బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవాలను నిర్వహించారని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆర్యవైశ్య సంఘం కోశాధికారిదాచే శివ, యువజన సెక్రెటరీ గోవింద్, ఆర్యవైశ్య మహిళలు, యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఉప్పునుంతల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** వినాయక చవితినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజైన బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన మంటపాలలో ప్రతిష్టించిన ఏకదంతుడికి భక్తులు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. మండల కేంద్రమైన ఉప్పు నుంతలలో కోట బురుజువద్ద, రెడ్డిభవనం వద్ద, బిసికాలనీ, వినాయకుని గుడి, మరిపెల్లి మార్గంలో ప్రతిష్టించిన గణనాథుల వద్ద భక్తులు ఘనంగా పూజలు చేశారు. అదేవిధంగా సదగోడు మార్గంలో ఉన్న విగ్రహాల వద్ద భక్తులు ఘనంగా పూజలు చేశారు. రాత్రివేళలో సదగోడుమార్గంలో ఉన్నవిగ్రహాల వద్ద మహిళలుకోలాటాలు, బతుకమ్మలువేసిఘనంగా సంబరాలు జరుపుకుంటున్నారు.

# నేర పరిశోధన పారదర్శకంగా నిర్వహించాలి

### నెలవారి సమీక్షలో ఎస్పీ కె. నరసింహ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** కేసుల పరిశోధన పారదర్శకంగా చేయడంలో శ్రద్ధ వహించాలని ఎస్పీ కె. నరసింహ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ నరసింహ సిబ్బందికి నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ క్రైమ్ కేసులలో పరిశోధన పారదర్శకంగా చేయడంలో శ్రద్ధ వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పేలుడు పదార్థాల అక్రమ నిల్వలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ప్రస్తుతం సైబర్ నేరాలు చాలా జరుగుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి సైబర్ ఆధారిత నేరాలను మరింత సమర్థవంతంగా కట్టడి చేసేందుకు జిల్లాలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో నియమించింది. దీనివల్ల పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయటమే ధ్యేయంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీలు మహేష్, రమణారెడ్డి, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎఓ రుక్మిణి, సిసి రాంరెడ్డి, ఇన్స్‌పెక్టర్లు, రిజర్వు ఇన్స్‌పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

# ఓటర్ జాబితాలో అవకతవకలు..!

### వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** ఓటర్ జాబితాలో అవకతకవలు ఉన్నాయని, పూర్తి స్థాయిలో అధికారులు విచారణ చేయలేదని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఓటర్ జాబితాలో అవకతవకలు ఉన్నయని, మరణించిన ఓట్లను బిఎల్ఓ, వీఆర్వోలు ప్రాథమిక విచారణ జరపకుండా జనన మరణాలను పరిశీలించి ఓట్లు తీసేయాలంటే జిల్లాలో ఉండే, ఎలక్షన్ కమిషన్ అని పార్టీల వివరణ తీసుకోకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఓటర్ లిస్టు మండల స్థాయిలో కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని, ఓటర్ లిస్టులను అన్ని పార్టీల జిల్లా అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేయాలి అని అన్నారు మరణించిన వారిని ఓటర్ లిస్ట్ కెళ్ళి తొలగించాలి. ఈ ప్రభుత్వం అబద్ధం మాటలు చెబుతూ మొన్న జరిగిన సోనియా గాంధీ బహిరంగ సభలో ఆరు పథకాలు కాంగ్రెస్ పార్టీ మేని ఫెస్టో విడుదల చేసింది తెలంగాణ ఇస్తానని చెప్పింది తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వకూడదని మనసులో ఉంటే భారతదేశంలో ఉండే 135 పార్టీలను ఏకం చేసి ఒప్పించి మెప్పించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది బిఆర్‌ఎస్ పార్టీ వాళ్ళ ఒక్కరే ఒప్పించి మెప్పించి సోనియగాంధీ తెలంగాణ ఇచ్చింది బిఆర్‌ఎస్ పార్టీ వాళ్ళ ఒక్కరే కొట్లాడితే తెలంగాణ రాలేదని కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ తెలంగాణ ఇస్తానని చెప్పి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ టీఆర్‌ఎస్ పార్టీ కుటుంబ పాలన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రజల అభిష్టానం మీదకే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని సామాన్య ప్రజలు రేషన్ కార్డు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రేషన్ కార్డులో ఎంతమంది ఉంటే అంతమంది తంబు



మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

పెడితేనే రేషన్ బియ్యం ఇవ్వబడుతుందని డీలర్లు ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు రేషన్ షాపు బియ్యం పై ఎన్నో కుటుంబాలు ఆధారపడి బతుకుతున్నాయి ప్రజలు కూలి పని చేసుకుని బ్రతకడానికి వేరే ఊరి వెళ్తే వారి పై రేషన్ బియ్యం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు అలాంటి ఆకంక్షలు ఏమన్నా ఉంటే వెంటనే వ్యక్తం వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ సేవాదళ్‌జిల్లా అధ్యక్షులు జానకిరాములు వనపర్తి మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ గోపాల్పేట్ మండల అధ్యక్షులు గణేష్ గౌడ్ పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న పథకాలు

### - కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కాంక్షిస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల చేత మన్ననలను పొందుతున్నాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. తెలంగాణ పథకాలు దేశం గర్వించేలా ఉన్నాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ సుస్థిరమైన సమర్థపాలనను అన్ని వర్గాల ప్రజలు కీర్తిస్తున్నారని ఆయన కొనియాడారు. కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన కుమార్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఎమ్మెల్యే సహకారంతో ధరఖాస్తు చేసుకోగా... బుధవారం మంజూరైన రూ.2.50లక్షల ఎల్.ఓ.సీ చెక్కును కుమార్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. పథకం అమలులో ప్రభుత్వ తీరును ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వెల్దండ మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామసర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి, నాయకులు పొనుగోటి భాస్కర్‌రావు, తదితరులు ఉన్నారు.



ఎల్‌ఓసీ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఉర్దూ మీడియం రోస్టర్ మార్చాలంటూ వినతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఉర్దూ మీడియాం టీచర్ పోస్టులకు సంబంధించిన రోస్టర్‌లో మార్పులు చేయాలని డీఎస్సీ అభ్యర్థులు కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్, డీఈఓ గోవిందరాజులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ ఉర్దూ మీడియాంలో ఖాళీగా ఉన్న పోస్టులను ముస్లిం అభ్యర్థులకే కేటాయించాలని కోరారు. ముస్లి మైనార్టీలు తప్పించి వేరే వర్గాలకు చెందిన వారెవరు ఉర్దూ మీడియంలో చదువుకోరని తెలిపారు. కాబట్టి ఉర్దూ మీడియంలో ఖాళీ పోస్టులుఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ చేయడం సరికాదన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ముస్లిం మైనార్టీ అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా సవరించి కొత్త రోస్టర్‌ను ప్రకటిం చాలన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఉర్దూ మీడియం పోస్టులను బీసీ ఈ లేదా జనరల్ విభాగంలో కేటాయించాలని జిల్లా కలెక్టర్, డీఈఓలకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో మసీదుల కమిటీ మాజీ అధ్యక్షులు ఖాజా ఖుతుబుద్దిన్, అల్‌ఖైర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హామీద్, గులాం అహ్మెద్, నాగర్‌కర్నూల్ జిల్లాలోని సెకండరి గ్రేడ్, స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ మీడియం టీచర్ అభ్యర్థులు పాల్గొన్నారు.



డీఈఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# ఘనంగా సత్యయాదవ్ జన్మదిన వేడుకలు

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ నాయకుడు సత్యయాదవ్ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని స్వామి వివేకానంద చౌరస్తాలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సత్యయాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని వింజమూరు గ్రామం నుంచి వందలాది ద్విచక్ర వాహనాల మధ్య సత్యయాదవ్‌ను ఊరేగిస్తూ భారీర్యాలీ మధ్య కోయిల్‌కొండకు చేరుకున్నారు. కోయిల్‌కొండలో వందలాదిగా తరలివచ్చిన పార్టీ అభిమానులు, ఆత్మీయుల మధ్య భారీ కేక్ కట్‌చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. సత్యయాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా సత్యయాదవ్ అభిమానులు పార్టీ నాయకులు భారీతా తరలివచ్చి రక్తదానం



కేక్ కట్ చేస్తున్న సత్యయాదవ్



చేశారు. ఈసందర్భంగా సత్యయాదవ్ మాట్లాడుతూ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు చూపిన ప్రేమను, ఆప్యాయతను ఎన్నటికి మరచిపోనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజల ఆశీస్సులు ఎప్పటికి ఇలానే ఉండాని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానన్నారు. రాబోయే రోజులలో నారాయణపేట నియోజకవర్గం నుంచి బిజెపి పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, మణికొండ సర్పంచ్ గంగన్న యాదవ్, బిజెపి నేతలు నాగరాజుగౌడ్, రఘునాయక్, వెంకట్‌నాయక్, శేఖర్, పూజారి గోపాల్, బి. శ్రీధర్, టి. వేణుగోపాల్, గడ్డం నాగరాజు, చరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌ను ముట్టడించిన అంగన్వాడీ కార్యకర్తలు

**వనపర్తి క్రైం, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం జిల్లా కలెక్టర్ ను ముట్టడించారు. అంతకన్నా ముందు వనపర్తిలోని రాజీవ్ చౌక్ లో మానవహారం నిర్వహించి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. దాదాపు మూడు గంటలపాటు సమరశీలంగా పోరాటం నిర్వహించారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 11 రోజుల పాటు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ సెంటర్లో తాళాలు పగలగొట్టి తిరిగి కొత్త తాళాలు వేశారు తప్ప సెంటర్లు నడిపే స్థితిలో ఎవవూ లేరని పేర్కొన్నారు. అంగన్వాడీల సమస్యలను తక్షణం పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు టీచర్కు, ఐదు లక్షలు హెల్పర్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం.రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, గోపాలకృష్ణ, ఎస్.రాము, నందిమల్ల రాములు అంగన్వాడీ యూనియన్ నాయకులు రమాదేవి, అరుణ, విజయ, పద్మ, రాధా, వెంకటేశ్వరమ్మ, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

## ఈసీ నిబంధనలకు లోబడి పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల మేనేజ్‌మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని కోరారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్‌ల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుంది. అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలోఅదనపు ఎస్పీ రాములు, డీఎస్పీలు మహేష్, శ్రీనివాసులు, సిసి రాంరెడ్డి, సిఐలు, ఎస్సైలు, ఐటి కోర్ సిబ్బంది, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

## క్రాప్ లోన్ కోసం రైతులు బ్యాంకులను సంప్రదించాలి

### ● వనపర్తి కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** క్రాప్ లోన్ కావలసిన రైతులు తమ ఖాతాలు ఉన్న బ్యాంకులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన బ్యాంకర్ల సంప్రదింపులు, సమ న్వయ సమావేశంలో కొత్త క్రాప్ రుణాలు పై సమీక్షా సందర్భంగా కలెక్టర్ కొత్త క్రాప్ రుణాల పై సమీక్ష నిర్వహించి బ్యాంకర్ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసి రైతుల లోన్ అకౌంట్ లో జమ చేసినందుకు రుణ మాఫీ అయిన రైతులు అందరూ కొత్త రుణాలకు అర్హులే నని తెలి పారు. స్పందించిన బ్యాంకర్లు రైతులు కొత్త రుణాలు తీసుకోడానికి ముందుకు రావడం లేదని తెలిపారు. అందువల్లకొత్త క్రాప్‌లోన్ కావ లసిన రైతులు బ్యాంకులను సంప్రదించే విధంగాఎ.ఇ.ఒలు అవగా హన కల్పించాలని సూచించారు.



## మా సమస్యలు పరిష్కరించండి

### - కలెక్టరేట్ ముట్టడించిన అంగన్‌వాడీలు



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షురాలు ఏ సరోజ మాట్లాడుతూ ఏండ్లుగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు సేవలు చేస్తున్నారని, ప్రభుత్వం అనేక సర్వేలకు అంగన్‌వాడీలను వినియోగించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. 10రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వంపట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమ్మె చేపట్టినా ప్రభుత్వంలో చలనం లేదని, వెంటనే మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు ఇవ్వాలని, వలంటరీ రిటైర్‌మెంట్ తీసుకునే అవకాశం కల్పించాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసిన ఎంబీ చర్చి కమిటీ సభ్యులు



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని ఎంబీ చర్చి కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జడ్చర్ల క్రిస్టియన్ కమ్యూనిటీ సంబంధించి పలు అభివృద్ధి పనుల గురించి కల్వరి కొండ, కమ్యూనిటీ హాల్ కాంపౌండ్, సమాధుల స్థలం, బేతని ఎంబీ చర్చి పక్కనే పారుతున్న మురుగు కాలువ వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అధ్యక్షుడు జెడీబెంజిమన్, కార్యదర్శి ఎంఏ దేవదానం, జీసీ కాలేబు, జీడీ నిత్యానందం, లూథర్, వైజీ ప్రీతం, గడ్డం సాగర్, ప్రసాద్, జయరాజ్ ఉన్నారు.

## ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా తెరాస కార్యాలయంలో కోయిల్‌కొండ మండలం పారుపల్లి గ్రామానికి చెందిన జి. చెన్నమ్మ భర్త జి. కృష్ణయ్యకు 1 లక్ష 25 వేల రూపాయలు నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన కె. నింగప్ప తండ్రి కె. రామ్‌కిష్టప్పకు ఒక లక్ష రూపాయల అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసి పత్రాలు, నారాయణపేట జిల్లా బిసి కాలనీకి చెందిన బిఆర్‌ఎస్ కార్యకర్త ముగ్గు ఉషనప్ప రోడ్డు ప్రమాదంలో చనిపోయినందున వారి ఇంటికి వెళ్లి వారి తల్లికి ప్రమాదభీమా రూ. 2 లక్షల చెక్కును అందజేశారు.

